www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 12, ఆగస్టు 2025 పేజీలు: 04



# వనపర్తిలో మోడీ శవయాత్ర

- దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు
- రాహుల్ గాంధీని అరెస్టు చేస్తే సహించేది లేదు
- దొంగ ఓట్లతో గద్దెనెక్కిన బీజేపీ
- దొంగ ఓట్లను తొలగించమంటే అరెస్టులు చేయడం దుర్మాగం

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్):

దొంగ ఓట్లను ప్రోత్సహిస్తూ ప్రతిపక్షాల మద్దతుతో గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం నిరంకుశ పాలన చేస్తుందని వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు దుయ్య బట్టాయి. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన మోడీ శవ యాత్ర దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. దొంగ ఓట్లు ఉన్నాయని ఆధారాలతో మిగతా 2లో..



# కాంగ్రెస్ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి చేయాలి

- టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి



పెద్దవంగర, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-ఆగస్టు 11:

కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో కృషి చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పలు గ్రామాలను సందర్శించిన ఆమె, ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ పాలనలో జరిగిన అభివృద్ధి పనులను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రజల సమస్యలను గుర్తించి మిగతా 2లో..

# ప్రపంచ మేధావి అంబేద్కర్ విగ్రహావిష్కరణ

## అంబేద్కర్ భారతదేశానికి దిక్సూచి

- రాజ్యాంగం ఆర్టికల్ 3 ప్రకారమే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు
- విద్య ద్వారానే అభివృద్ధిలో ముందడుగు వేస్తాం
- అచ్చంపేటలో రూ.3 కోట్లతో పురపాలక భవనం ప్రారంభించిన మంత్రి, ఎమ్మెల్యే
- నల్లమల్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి,
(నేటి పోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 11:

భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణతో పాటు అచ్చంపేట పట్టణంలోని పురపాలక భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి, మిగతా 2లో..





# వనపర్తిలో మోడీ శవయాత్ర

(మొదటిపేజీ తరువాయి..)

సహా నిరూపించి వాటిని తొలగించాలని శాంతియుత పద్ధతిలో నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీని, ప్రియాంక గాంధీని అరెస్టు చేసి బిజెపి తన వక్ర బుద్ధుని ప్రదర్శించిందని వారు పేర్కొన్నారు. ప్రజల కోసం అహర్నిశలు పరితపించే తమ నాయకులపై అక్రమ కేసులు బనాయించడాన్ని నిరసిస్తూ జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. గత పది రోజుల క్రితం దేశంలో పెద్ద ఎత్తున దొంగ ఓట్లు నమోదయి ఉన్నాయని వాటిని తొలగించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తే అందుకు స్పందించిన బిజెపి ప్రభుత్వం ఆధారాలతో నిరూపించాలని నోటీసులు జారీ చేసింది. అందుకు సానుకూలంగా స్పందించిన రాహుల్ గాంధీ ఆధారాలతో సహా దొంగ ఓట్ల జాబితాలు బహిర్గతం చేశారు.వెంటనే దొంగ ఓట్లను తొలగించాలని సోమవారం ఢిల్లీలో శాంతియుత నిరసన చేపట్టిన రాహుల్ గాంధీని ప్రియాంక గాంధీని అరెస్టు చేయడం బిజెపి దుర్మార్గపు పాలన చాటి చెబుతుందన్నారు.



# జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 11:

అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామ సమీపంలో ఉన్న మైనార్టీ గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో సోమవారం ఉప్పునుంతల వైద్య సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ అహ్మద్, స్టాఫ్ నర్స్ బౌరమ్మ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా ఆల్బెండజో మాత్రలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌హెచ్‌పి.వరలక్ష్మి, ఏఎన్ఎంలు నారాయణమ్మ, సావిత్రి, ఆశా వర్కర్ గాయత్రి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.







# కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త శ్రమించాలి

(మొదటిపేజీ తరువాయి..)

వాటి పరిష్కారానికి కృషి చేయడం ద్వారానే పార్టీపై నమ్మకం పెరుగుతుందని గుర్తుచేశారు. తదుపరి, పెద్దవంగర మండలంలోని పలు బాధిత కుటుంబాలను ఝాన్సీ రెడ్డి పరామర్శించారు. మండలంలోని పోచంపల్లి గ్రామంలో కనుకుంట్ల బుచ్చమ్మ, మైలపాక చంద్రమ్మ, అలాగే ఎనిమిది తండలో గ్రామ సోషల్ మీడియా సమన్వయకర్త బానోతు రాంచరణ్ గారి నానమ్మ బానోతు పిటమ్మ ఇటీవల మృతి చెందగా, వారి కుటుంబ సభ్యులను కలసి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బానోతు గోపాల్, శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, సైదులు, కారుపాటి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.









# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

(మొదటిపేజీ తరువాయి..)

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. సోమవారం అచ్చంపేట పట్టణంలోని ముందుగా పురపాలక రూ.3 మూడు కోట్లతో నిర్మించిన భవనాన్ని మంత్రి వివేక్, ఎమ్మెల్యే వంశీకృష్ణ ప్రారం భించారు. అదేవిధంగా నియోజకవర్గంలోని బల్మూరు మం డలం కొండనాగుల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయడం జరిగిం ది. కొండనాగుల గ్రామంలో స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మంత్రి, ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం ఆర్టికల్ 3 ప్రకారం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ఈ సందర్భంగా తెలిపారు. ప్రతి ఒక్కరూ విద్యుత్ ద్వారానే అభివృద్ధి రంగంలో ముందుకు దూసుకు వెళ్తారని తెలిపారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ చూపిన బాటలో ప్రయాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. గ్రామాల్లో ఉన్నటువంటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చూపిన మంచి మార్గంలో ప్రతి ఒక్కరు ముందుకు వెళుతూ మేధావుల పుస్తకాలను చదువుతూ విద్యారంగంలో ముందుకు దూసుకు వెళ్లాలని ఈ సందర్భంగా యువతకు పిలుపునిచ్చారు. ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో కష్టసుఖాలను ఎదుర్కొంటూ ప్రపంచ మేధావి అయ్యారని, ఆయన చూపిన మార్గంలోనే ప్రతి ఒక్కరూ ప్రయాణించాలని ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే కోరారు. ప్రాంత ప్రజలు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి నల్లమల్ల అచ్చంపేట నియోజకవర్గం అభివృద్ధిలో పాటుపడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలన కొనసాగించి అచ్చంపేట పట్టణంలో ఒక మున్సిపల్ భవనాన్ని నిర్మించలేక పోవడం సిగ్గుచేటుగా ఉందని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరన్నర లోపే అన్ని రకాల వసతులతో ఒక అద్భుతమైన భవనాన్ని నిర్మించుకున్నందుకు ఎంతో సంతోషకరంగా ఉందని ఈ సందర్భంగా వారు అన్నారు.

## అయ్యా సారు నాకు ఇల్లు లేదు.. మంత్రిని వేడుకున్న మహిళ వృద్ధురాలు..

ఇందిరమ్మ ఇళ్ల పేరిట ఉన్నోళ్లకే ఇల్లు మంజూ రయ్యాయని, నేడు గూడు లేక పూరి గుడిసెల్లోనే మగ్గుతు న్న నన్ను నా వైపు చూసేవారు లేరయ్యా.. మీ కాళ్లు మొక్కుతా నాకు ఎలా అయినా ఇల్లు మంజూరు చేయండి అంటూ మంత్రి వివేక్‌ను ఓ వృద్ధురాలు అంబేద్కర్ విగ్ర హావిష్కరణకు వచ్చిన సందర్భంగా మంత్రిని అడగడం జరి గింది. రెండో విడత తప్పకుండా నీకు ఇల్లు వచ్చే విధంగా చూస్తామని ఆ వృద్ధురాలికి హామీ ఇచ్చారు. అనంతరం బల్మూరు మండల పరిధిలోని రామాజీ పల్లి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, కొండనాగుల గ్రామం లో నూతన గ్రామపంచాయతీ భవన ప్రారంభోత్సవం, కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఈ కార్య క్రమంలో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి, సమతా సైనిక అధ్యక్షుడు, కవి గాయకుడు రెంజర్ల రాజేష్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, నల్లమల్ల కళాకారుల బృందం జక్కగోపాల్, యువజన సంఘం నాయకులు, కార్యకర్తలు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, మహిళలు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకం





## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. ఇటీవల జర్నలిస్ట్ నూతన జిల్లా కమిటీ ఏర్పాటు అయిన సందర్భంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాధవరావు, బి. రాజు ఆధ్వర్యంలో జర్నలిస్ట్ లు సోమవారం జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్ ను సన్మానించి, మెమోంటో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు అందే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు. జర్నలిస్టులు నీతి, నిబద్ధతతో పని చేయాలని ఎలాంటి పక్షపాత ధోరణి అవలంభించకుండా వాస్తవాలను ప్రతిబింబించే విధంగా వార్తలు రాయాలని సూచించారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు విషయంపై జిల్లా అధ్యక్షుడు మాధవ రావు కలెక్టర్ దృష్టి కి తీసుకురాగా త్వరలో పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారాం ను మెమొంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాధవ రావు, బి. రాజు, జిల్లా కోశాధికారి ద్యారపోగు మన్యం, ఉపాధ్యక్షులు నాకొండ యాదవ్, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు చీర్ల ఆంజనేయులు, నరసింహారాజు, కోశాధికారి అరుణ్ కుమార్, నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్ కుమార్, వనపర్తి టౌన్ అధ్యక్షుడు తైలం అరుణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.



# చార్టెడ్ అకౌంటెంట్ కు మాజీ మంత్రి ఘన సన్మానం

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**



పెద్దమందడి మండల పరిధిలోని జగత్ పల్లి గ్రామానికి చెందిన చెవ్వ లోకేష్ యాదవ్ అనే ఉన్నత విద్యావంతుడు చార్టెడ్ అకౌంటెంట్ కోర్సు పూర్తి చేసుకున్న సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆయనను తన నివాసంలో అభినందించి ఘనంగా సన్మానించారు. సోమవారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కుమార్ యాదవ్ నేతృత్వంలో లోకేష్ యాదవ్ ను జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసానికి వెళ్లి లోకేష్ యాదవ్ ను పరిచయం చేశారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి చార్టెడ్ అకౌంటెంట్ కోర్సు పూర్తి చేసుకున్న ఆ యువకుడిని అభినందిస్తూ అతడు చదువుకున్న పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం శాలువా కప్పి మిఠాయి తినిపించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో లోకేష్ యాదవ్ తండ్రి రాములు యాదవ్, గట్టు నాయుడు, సుఖేందర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, ఖాజా, రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# నులి పురుగుల నివారణతో ఆరోగ్యం

**తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఆగస్టు 11**

నులిపురుగుల నివారణతోనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు పేర్కొన్నారు. సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. కమిషనర్ శ్యాంసుందర్, వైద్యాధికారి జ్వలితతో కలిసి డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడారు.

ఏడాది పిల్లల నుంచి 19 ఏళ్ల వరకు ప్రతి ఒక్కరు ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజల్ మాత్రలను వేసుకోవాలని కోరారు. ఈ మాత్రలతో పిల్లల్లో నులి పురుగుల సమస్య, రక్తహీనత, బుద్ధి మాంద్యం, చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు.

1 నుంచి 2 సంవత్సరాల్లోపు పిల్లలకు 200 మి.గ్రా, 3 నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు 400 మి.గ్రా ఆల్బెండజోల్ మాత్రలు మధ్యాహ్నం భోజనం తరువాత వేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో హెచ్ఎం జెల్ల లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిపిఆర్ విధానాన్ని ప్రతి ఒక్కరు నేర్చుకోవాలి







## -జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

ఇటీవల కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా మనుషులు అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోతున్నారని, ఇలాంటి విపత్కర పరిస్తితుల్లో ప్రాణాలు కాపాడగలిగె సిపిఆర్ (కార్డియాక్ పల్మనరి రిసెక్రియేషన్) విధానాన్ని ప్రతి ఒక్కరు నేర్చుకొని అవసరం ఉన్నప్పుడు ప్రయోగించి సాటి మనిషి ప్రాణాలు కాపాడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. సోమవారం కలెక్టరేట్ లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు డాక్టర్ రఘు సిపిఆర్ పై నమూనా శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిపిఆర్ చేసే విధానం భారత దేశంలో కేవలం 1-2 శాతం ప్రజలకు మాత్రమే అవగాహన ఉందని, అదే ఇతర దేశాల్లో 30 శాతం ప్రజలకు సిపిఆర్ ఎలా చేయాలో శిక్షణ పొందుతారన్నారు.

ఈ మధ్య కాలంలో ఎక్కడో ఒక చోట వయసుతో సంబంధం లేకుండా అకస్మాత్తుగా గుండె ఆగిపోవడం, ఊపిరితిత్తులు పనిచేయకపోవడం వల్ల చనిపోతున్నారని, ఇలాంటి వారికి కొన్ని క్షణాల లోపు సిపిఆర్ విధానం చేయడం వల్ల 85 శాతం తిరిగి బతికించే అవకాశం ఏర్పడుతుందన్నారు.

నిత్యజీవితంలో ఇలాంటి విపత్కర పరిస్థితులు ఎవరికైన వచ్చి ఎవరైనా చూస్తే వెంటనే సిపిఆర్ చేసి ఒక నిండు ప్రాణం కాపాడిన వారవుతారని, అందువల్ల జిల్లాలో ప్రతి ఒక్కరు సిపిఆర్ విధానాన్ని నేర్చుకోవాలని సూచించారు. దీనికోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా విభాగం వారిగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని వైద్య శాఖ అధికారిని ఆదేశించారు. పోలీస్, ఆశా వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విలేకరులు, ఇతర శాఖల సిబ్బందికి సైతం శిక్షణ ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులు ను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. కీమ్య నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య అడిషనల్ ఎస్పీఆర్ వీరారెడ్డి ఆర్డిఓ సుబ్రహ్మణ్యం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామచంద్రరావు, మహబూబ్ నగర్ వైద్య విభాగం నుండి డా. రఘు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ పట్టణ జమా మస్జిద్ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

## అధ్యక్షుడిగా మహమ్మద్ అలీమ్..

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఆగస్టు 11**



తొర్రూర్ పట్టణ కేంద్రంలో సోమవారం స్థానిక జమా మస్జిద్ నూతన కమిటీని పట్టణ కేంద్రానికి చెందిన ముస్లిం సోదర సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా మహమ్మద్ అలీమ్, ఉపాధ్యక్షులుగాబీ ఎండి మౌలానా పాషా,ఎండి షబ్బీర్ అలీ, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ అమీర్, సహాయ కార్యదర్శిగా మహమ్మద్ యాకూబ్ పాషా, కోశాధికారిగా గౌస్ మొహినోద్దీన్, సహాయ కోశాధికారిగా,%ాణ%.చాంద్ పాషా,

కమిటీ మెంబర్స్

ఎండి అబ్దుల్ గని

ఎండి అమినుల్ ఇస్లాం

ఎండి ఎజాజ్

ఎండి యాకూబ్

ఎండి ఇమ్రాన్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అలీం, ప్రధాన కార్యదర్శి అమీర్, కోశాధికారి గౌస్ మోహినోద్దీన్ ల్లు సంయుక్తంగా మాట్లాడుతూ కమిటీ ఎన్నికకు సహకరించిన మాతోటి ముస్లిం సోదరులందరికీ పేరు- పేరునా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని తెలుపుతూ మాపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ మస్జిద్ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.